డియర్ రెసిడెంట్స్,

సెకెండ్ ఫ్లోర్, కార్నర్ ఫ్లాట్ కుర్ర ప్లీడర్‌తో కలిసి నే లేచిపోతున్నా. యింతవరకూ నా యందు దయ చూపించిన మీ అందరికీ నా కృతజ్ఞతలు.

— ఉత్పల

స్నోసెవ్ఁ ఎపార్ట్‌మెంట్స్ నోటీసుబోర్డ్‌లో అంటించబడిందా కాయితం. ఆమె పూర్వ జీవితంలోకి తొంగిచూస్తే...

* * *

కావల్సి వచ్చిందా? యింత రాత్రి పూట ఎవడితో రంకు చేయటానికెళ్ళావ్?'' ఆమె తలని గోడకేసి కొట్టి, గట్టిగా తన్ని ఆవేశంతో తోసాడు. అతడి బట్టలు చిరిగిపోయాయి. కానీ కసితీరలేదు. పిచ్చోడిలా అసభ్యంగా తిట్టాడు. అతడు సంఘంలో పరువయిన డాక్టరు!

ఆ ఆడదాని కన్నీళ్ళు నిశ్శబ్దంగా యింకిపోయాయి. ఆ మగాడి అరుపులు గట్టిగా విన్పిడంతో అంతా కిటికీల నిండీ, తలుపు సందుల్నిండీ వినసాగారు.

''పాపం, చాలా మంచిది. నోరన్నా ఎత్తదు. సీతమ్మ తల్లి. అంత ఓర్పున్న ఆడది ఈ కాలంలో కూడా ఉందంటే వింతే'' ఆమె సహనాన్ని

# సాఫ్ట్ కార్నర్

-ఉరిటి సులేఖ

ఆకాశపు చీకటి కొమ్మల్లోంచి నక్షత్ర పూలు ఊగుతున్నాయి. నిశ్శబ్దంగా నవ్వుతోంది వెన్నెల. టెర్రెస్ మీద ఒంటరిగా కూచుని చీకట్లో చిక్కుకున్న కాంతిని చూస్తోంది ఉత్పల.

పుప్పొడి మెరుగు, కెరటాల మరుగు, తడారని యిసుక తిన్నె నునుపు, నక్షత్ర మెరుపు, కనుఱెప్ప కింది నవ్వు కలబోసి నట్టుంటుంది ఆమె.

''ఎక్ లడ్‌కీతో దేఖాతో ఎయ్ సా లగా, జైసే చాందినీ రాత్ జైసే...''

తియ్యని వేదనలా విన్పిస్తోందా పాట. గాలి అలల్లో తేలుకుంటూ, పాత జన్మల తీపి జ్ఞాపకాల నావలో గుండెకు చేరువవుతూ! ఆర్.డి.బర్మన్ ఆఖరి కేసెట్టంట!

తన్మయంగా పాటలో లీనమయిన ఉత్పల పీడకలలోలా ఉలిక్కిపడింది, సందు చివర వీధి దీపపు వెలుగులో, వస్తోన్న ఆకారాన్ని చూట్టంతో!

బట్టతల, పొట్టిదయిన గుండ్రటి కాయం, ఆమె కన్నా అరంగుళం ఎత్తులో! అతడే ఉత్పల భర్త, డాక్టరు!

''యిదేంటబ్బా, నైట్ డ్యూటీ అన్జెప్పిన మనిషి యిప్పుడే దయచేస్తున్నాడు!'' గుండె దడదడలాడ్తోంటే పులిని చూసిన లేడి పిల్లలా యింటికి చేరుకుంది.

''యింత రాత్రి పూట అక్కడి కెందుకెళ్ళావ్?''

''చల్లగాలికోసం''

''నా పర్మిషన్ లేకుండా కొంపదాటటానికి నీకెంత ధయిర్యం? యూ... బిచ్'' అంటూ జుట్టు పట్టుకుని గట్టిగా వీపు మీద గుద్దాడు.

అతడో చదూకున్న గాడిద! సారీ, అనవసరంగా ఆ మూగ జీవాన్నెందుకు ఆడిపోస్కోటం? అందుకే అతడో చదూకున్న మ... ని... షి! ఈ సృష్టిలో మనిషంత ప్రమాదకరమయిన ప్రాణి వేరేదీ లేదు.

''ఏం... ఎంతకు తెగించావే! నీకు చల్లగాలి

తియ్యని వేదనలా వినిపిస్తోందా పాట. తన్మయంగా పాటలో లీనమయిన ఉత్పల పీడ కలలోలా ఉలిక్కిపడింది, సందు చివర వీధి దీపపు వెలుగులో వస్తోన్న ఆకారాన్ని చూట్టంతో.

శ్లాఘిస్తున్నారు. ఆమె పరిస్థితికి తెగజాలి పడ్తున్నారు. సానుభూతి చూపిస్తున్నారు.

ఆ దుర్మార్గుడు ఎక్కడ తన్నాడో ఏమో ఆ అపర సీతాదేవి చావుకేక పెట్టింది. ఇక ఉండలేక ఒకాయన బయటకు రాబోయాడు.

''అయ్యో మీరెక్కడికి? భార్యాభర్తలన్నాకా సవాలక్ష ఉంటాయి. వాళ్ళే కొట్టుకుంటారు. మళ్ళీ వాళ్ళే కల్సిపోతారు. ఎటు చూసీ మనమే చెడ్డవుతాం. వాళ్ళంతా ఒకటే. మీరు [illegible]లికి రండి'' గబగబా ఈడ్చుకుపోయింది అతని భార్య.

కొట్టి కొట్టి అలసిపోయాడేమో ఆమె నట్లనే వదిలేసి బయట తాళం వేసి ఆస్పత్రికి వెళ్ళిపోయాడు ఆ డాక్టరు!

* * *


''పెళ్ళాం మీద అనుమానంతో యింటికి వచ్చిన మగ చుట్టాన్ని కూడా తనతోపాటే ఆస్పత్రికి తీస్కుపోతాడంట. హవ్వ!'' బుగ్గలు నొక్కుకున్నారు ఆడాళ్ళంతా.

ఆడది తల్చుకుంటే యినప పంజరాన్నన్నా బద్దలుగొట్టి ఎగిరిపోగలదన్న సంగతి వీళ్ళకెలా తెలుస్తుందీ?

ఒహవేళ నిజంగా ఆ తెంపు, ఆ కోరిక, ఆకాంక్ష, ఆ తెగింపు, ఆ పట్టుదల, ఆ పంతం ఓసారి పుట్టాయంటే ఆవేశాన్ని ఎవరూ ఆపలేరని వీళ్ళకి తెల్సేదెప్పుడు?

* * *

''మీరేంటండీ మరీ అంత అమాయకులు?



విడాకులిచ్చెయ్యొచ్చుగా మీ బాధ మేం చూళ్ళేక పోతున్నాం'' జాలి పడ్డ కొంతమంది. ''డైవోర్స్ ఇచ్చెయ్యండాంటే, ఏదో జాబ్ చూసుకుని హాపీగా బతికెయ్యొచ్చు''. మగాడు లేకపోతే బతకలేరా ఏంటి?'' కాలేజీ అమ్మాయి సలహా.

''మీ వాళ్ళని పిలిపించమ్మా. పెద్దాళ్ళు చెప్తే మారతాడేమో. విడాకులు, పెడాకులు అని తొందర పడకు. ఎట్టాంటి వాడయినా వాడు మగాడు అందునా మొగుడు! కాస్త ఓర్చుకోవాలి. మేం మాత్రం పడలేదూ?'' బామ్మగారి పెద్ద సలహా.

అట్లా ఉత్పల ఓ చర్చనీయాంశం అయింది. ఉత్పల తెగ సంబరపడిపోయింది. తనని ప్రేమించే (?) వాళ్ళు చాలామందే ఉన్నారు! ''యిదన్యాయం కదూ'' అని ఏ ఒక్కరూ ధయిర్యంగా వచ్చి తన భర్తని నిలదీయటం లేదన్న సంగతి ఆ క్షణం ఆమెకు తట్టలేదు!

ఏ స్త్రీ అయినా కోరుకునేదంతే, గుప్పెడు

సానుభూతి!

* * *

"మేడమ్, మీ పర్స్"

"థాంక్సండీ"

"వెల్‌కమ్"

"విత్ ప్లెజర్" చెప్పి నాలిక్కర్చుకుంది.

"యిందాక కూరగాయలు కొంటోన్నప్పుడు దొరికింది. ఆ కూరలామె చెప్పింది యిది మీ పర్స్‌ని".

"అవును? యింతకీ మా యిల్లు యిక్కడని మీకెలా తెల్సు?" అందితన సహజ ధోరణిలో నవ్వుతూ.

"ఎలా అంటే నేను ఉండేది మన సెకెండ్ ఫ్లోర్ కార్నర్ ఫ్లాట్‌లోనే కాబట్టి!"

"అవును? అంటే సాయింత్రం పూట అంత మంచి పాట పెట్టేది మీరేనా?"

"ఆ, అవన్నీ మీకోసమే. మీరుంటున్నది ఈ ఫ్లాట్‌లో కాదు, నా సాఫ్ట్‌కార్నర్‌లో. అంటే నా హృదయంలో!"

మొదటక్షరాన్ని మాత్రమే బయటకు చెప్పి మిగిలినదంతా మౌనంగా చెప్పుకున్నాడు చరణ్.

ఆడది తల్చుకుంటే కాలానికయినా కళ్ళెం వెయ్యగలదు. సూర్యుడి కళ్ళు కప్పగలదు! చంద్రుడ్నే కాపలా పెట్టుకోగలదు!

అంతవరకూ కేవలం అనుమానంతోనే దహించుకుపోతున్న ఆమె భర్త అనుమానం నిజమైంది.

* * *

నువ్వు కూడా చలం అభిమానివా?"

"కూడా, అంటున్నావేంటి? నువ్వూనా?"

"ఆ" అంటూ సంబరంగా మైదానాన్ని చేతిలోకి తీసుకుంది.

"చలం అభిమానులు రెండు రకాలు. అతని శైలి అందాన్ని, అతని రచనలో శృంగారాన్ని, రసికతను మాత్రమే చూసే వాళ్ళు కొంతమంద యితే అతని వేదనని, స్త్రీ స్వేచ్ఛకై అతను పడ్డ తాపత్రయాన్ని చూసేవారు యింకొంత మంది. యింతకీ నువ్వేరకం?"

"ఎలా అయినా అందరూ అతని అభిమానులే కదూ" మాటకి దొరకడు చరణ్.

"నాకు రాజేశ్వరి ప్రాణం. మరి నీకు!"

"ఉత్పల" ఆమెని మరి మాటాడనివ్వకుండా తన బాహువుల్లో బంధించాడు.

"నేను చలం పాత్రనా" అంది గారంగా.

"అవ్వకూడదా!" తనలో కల్పుకున్నాడు. ఆ రోజు అది ఆరంభం తర్వాత్తర్వాత ఆనవాయితీ!

* * *

ఓ రాత్రి 'చరణ్, మనం ఎక్కడికన్నా దూరంగా వెళ్ళిపోదాం".

"తప్పకుండా"

"ఎప్పుడు"

"రేపు తెల్లారుజామునే"

"ఈజీట్!"

"యిదిగో చూడు టిక్కెట్లు"

"లవ్లీ"

* * *

మర్నాడుదయం ఎనిమిది గంటలు.

భగవాన్, మా ఎపార్ట్‌మెంట్‌లో యింకా ఎవ్వరూ ఆ లెటర్ చదవకూడదు. ఒకవేళ చదివినా నా మీద ముందటి సానుభూతినే చూపించి, అప్పట్లానే ప్రేమగానే ట్రీట్ చెయ్యనీ. నా భర్త యింకా ఆస్పత్రి నుండి యింటికి రాకూడదు".

"యిదిలా బరితెగించింది కాబట్టే మొగుడలా తన్నేవాడు. వాడలా ఉంటేనే యిదిట్లా లేచిపోయిందంటే హమ్మో అదెంత ఫాస్టో తెలుస్తోంది".

"అట్లాంటి దాన్ని చీరెయ్యాలి. నిక్షేపం లాంటి కాపురాన్ని పుటుక్కున తెంపేస్తుంది"



## గుర్రం

"ఈ గుర్రం ఆగకుండా పాతిక మైళ్ళు ఏకధాటిగా పరిగెత్తగలదు" అన్నాడు గుర్రాన్ని అమ్మబోయే వ్యక్తి.

"అయ్యబాబోయ్ అలా అయితే ఈ గుర్రం నాకొద్దండీ" అన్నాడు కొనబోయే వ్యక్తి.

"ఎందుకని?"

"మా ఊరు ఇక్కడికి పది మైళ్ళేనండీ".

— శ్రీకొండ (ఎర్రబోడు)

అందరూ ఈసడిస్తున్నారు. ప్రతిరోజూ కాలక్షేపానికి పనికి వచ్చే ఓ పాత్ర అనవసరంగా చేజారిపోయింది. యిప్పుడెవరి మీద జాలిపడాల్సి సానుభూతి ఎవరి మీద చూపించాలి! అందరినీ వేధిస్తోన్నదదే!

ఉత్పలా, రాజేశ్వరి, శశిరేఖ వీళ్ళంతా ఊహా నాయికలు. జీవితంలో వారిని అనుసరించాలి అనుకోటం నిజంగా మూర్ఖత్వం. అమ్మో ఎంతాశ! అంత స్వేచ్ఛ నీక్కావాలి! నువ్వు నాకు లొంగేవరకే చలం పాత్రవి! తర్వాత అపాత్రవి! నేను చలం అభిమానినే. నే మొదటి రకం వాడిని. నువ్వే ఈసడించుకున్నా పర్వాలేదు. సెలవ్.

— చరణ్


చేతిలో కాయితం వణుకుతోంది.

ప్రాణులన్నింటిలోకెల్లా మనిషి అత్యంత ప్రమాదకరమయిన ప్రాణి!

సారీస్ ఆశ్రమం వైపు అడుగులేస్తోంది ఉత్పల. నిజమైన సాఫ్ట్ కార్నర్!

(చలాన్కి వంద సంవత్సరాల సందర్భంగా ప్రేమతో అంకితం — సులేఖ)

*



## ఇంతకీ...

ప్రేమ విషయంలో సంజయ్ దత్‌కి ఇదివరకో నియమం వుండేది. ఒక్కసారి ఒక్కమ్మాయినే ప్రేమించేవాడు (ఆ తర్వాత విడిపోయేవాడు— అది వేరే విషయం). కానీ ఇపుడు (మాధురీ దీక్షిత్ ఎఫైర్ తర్వాత) అటు మోడల్ రియా పిళ్ళయ్‌తో, ఇటు మిస్ ఇండియా (రన్నర్ అప్) ఐశ్వర్యారాయ్‌తో ఒకేసారి ప్రేమకలాపాలు సాగిస్తోన్నాడు.

ఇంతకీ ఎవ్వర్ని ప్రేమిస్తోన్నాడు? ఎవ్వర్ని 'స్పేర్'లో వుంచాడు?

—జెమిని

